ప్రభువు సేవలో తరింపు..

- 12 దశాబ్దాలుగా క్రీస్తు స్మరణలో పులకిస్తున్న జనగామ ఉంద్రుపుర చర్చి
- రష్యాకు చెందిన దంపతుల చేతుల మీదుగా స్థాపితం
- 2005లో మహానేత చేతుల మీదుగా విద్యుత్ వెలుగులు ప్రారంభం


ఉంద్రుపుర చర్చి



మహానేత వైఎస్సార్ ప్రారంభించిన శిలాఫలకం


చర్చి స్థాపించిన ఉస్రు దంపతులు

జనగామ: జనగామ ఉంద్రుపుర సెంటనరీ బాపిస్టు చర్చి లోకరక్షకుడి సేవలో తరిస్తోంది. 124 ఏళ్లుగా క్రీస్తు సేవలో పులకిస్తోంది. 1901లో స్థాపితమైన ఈ చర్చి.. అనేక సేవా కార్యక్రమాలతో జిల్లాలో తల్లి సంఘం చర్చిగా ప్రాచుర్యం పొందింది. రష్యాకు చెందిన దంపతులు అన్న ఉస్రు(భార్య), హెర్నీ ఉస్రు(భర్త) అనేక దేశాలు పర్యటిస్తూ చివరకు జనగామకు చేరుకున్నారు. 1901 నుంచి వారి సేవలు ఇక్కడ కొనసాగిస్తూ... ప్రెస్టన్ ఇన్‌స్టిట్యూట్ నుంచి చర్చి సేవలు, ప్రార్థనలు కొనసాగాయి. ఆ తర్వాత ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా (ప్రస్తుతం) మార్చారు. ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, సాంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఉస్రు దంపతులు ప్రెస్టన్ ఇన్‌స్టిట్యూట్ పరిధిలో 63 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందిస్తూ, ఉత్తమ విద్యా బోధనతో అనాథ కుటుంబాలకు వసతి సౌకర్యం కల్పించి అండగా నిలిచారు. ఈ దంపతులకు 8 మంది సంతానం కలగగా, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత చదువులు ఇక్కడే పూర్తి చేశారు. తదనంతరం వారు రష్యా, అమెరికాకు వెళ్లి పోయారు. కాలక్రమేనా 1912లో భర్త హెర్నీ ఉస్రు మృతి చెందగా, భార్య అన్న ఉస్రు 1921లో రష్యాలో మృతి చెందారు. ఉస్రు పెద్ద కూతురు తండ్రి తోనే జనగామలో ఉంటూ సేవకార్యక్రమంలో పాలొనే వారు. ఆమె కూడా చనిపోవడంతో మృతదేహాన్ని ప్రెస్టన్‌లోని తండ్రి సమాధి పక్కనే ఖననం చేశారు.

2002లో నూతన చర్చి ప్రారంభం..

2000 సంవత్సరంలో చర్చి నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. 2002లో చర్చిని ప్రారంభించారు. 2005లో అప్పటి సీఎం, దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా ఉంద్రుపుర సెంటనరీ బాపిస్టు చర్చిలో విద్యుత్ వెలుగులు ప్రారంభించారు. ఇప్పటి వరకు అనేక మంది పాస్టర్లు కరుణామయుడి సన్నిధిలో సేవలందించారు. జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న చర్చిని 'తల్లి' చర్చిగా పిలుచుకుంటారు. క్రిస్మస్, గుడ్‌ఫ్రైడే, న్యూయర్, ఈస్టర్ పండుగల సమయంలో ప్రెస్టన్‌లో చర్చి స్థాపించిన తండ్రి, కూతురు సమాధుల వద్ద నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

హామీ నిలబెట్టుకోవాలి

- ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి


దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ: సమగ్రశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ ఏరియాలో 14 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సోమవారం ఎమ్మెల్యే సంఘీభావం తెలిపి మాట్లాడారు. సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి సమస్య తనకు తెలుసని, పోరాటంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్లు తాళ్లసురేష్‌రెడ్డి, ముస్త్యాల దయాకర్ ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం..

- మండల విద్యాధికారి జి.కళావతి


ఆర్థికసాయం అందజేస్తున్న ఎంఈఓ తదితరులు

దేవరుప్పుల: రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన మరిపెల్లి యాకయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మండల విద్యాధికారి గుంటుపల్లి కళావతి అన్నారు. సోమవారం మండలంలోని కామారెడ్డిగూడెంలో ఎస్ఎస్ఏ ఉద్యోగి యాకయ్య చిత్రపటానికి ఆమెతోపాటు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి నవాళులర్పించారు. విద్యాశాఖ, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల సహకారంతో సేకరించిన మొత్తం రూ.1,42,200 లను కుటుంబ సభ్యులైన వాణికి అందజేశారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు తాడూరి రమేశ్ ఆధ్వర్యంలో రూ. 20 వేల సాయం అందించి ఓదార్చారు. విద్యాశాఖ అంత్యక్రియల కింద మరో రూ.15 వేలు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిహెచ్ ఉపేందర్, కోల్కొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణు, ఆయా ఉపాధ్యాయ సంఘాల మండల బాధ్యులు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం


మాట్లాడుతున్న ఆర్డీఓ గోపీనాథ్

ఆర్డీఓ గోపీనాథ్

జనగామ రూరల్: క్రీస్తు బోధనలు ఆచరణీయమైనవని, సమాజంలో ప్రేమ కరుణతో మెలగాలని ఆయన చూపిన సత్య మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఆర్డీఓ గోపీనాథ్ అన్నారు. సోమవారం పట్టణంలో గాయత్రి గార్డెన్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కిస్మస్ వేడకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. క్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి బి.రవీందర్, తహశీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ సంపత్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, క్రైస్తవ మత బోధకులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు యూటీఎఫ్ కృషి

జఫర్‌గఢ్/కొడకండ్ల/పాలకుర్తి టౌన్: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం టీఎస్ యూటీఎఫ్ కృషి చేస్తుందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల నల్లగొండలో 28,29,30 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన సోమవారం ఆవిష్కరించారు. సంఘం మండల శాఖ అధ్యక్షుడు భూక్య వంశీకృష్ణ, ఉపాధ్యాయులు జితేందర్, కవిత, వనజాత పాల్గొన్నారు. అలాగే కొడకండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను సంఘం జిల్లా కార్యదర్శి పత్తి వెంకటాద్రి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఎస్ హెచ్‌ఎం ప్రభాకర్, సంఘ నాయకులు సోమయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, పాలకుర్తిలో సంఘం మహాసభల పోస్టర్లను విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య ఆవిష్కరించారు.

సీజేఐటీలో సెమీ క్రిస్మస్ సంబురాలు



ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు



మాట్లాడుతున్న డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి

జనగామ: మండలంలోని యశ్వంతాపూర్ క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయాపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కళాశాల అధ్యాపక, ఆచార్యులు, విద్యార్థుల ఆధ్వర్యంలో క్రిస్మస్ పండగ విశిష్టతను తెలియజేసే విధంగా సంబురాలను జరుపుకున్నారు. యేసు క్రీస్తు జన్మవృత్తాంతాన్ని కళ్లకు కట్టినట్లు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి మట్లాడుతూ దేవున్ని స్మరిస్తూ, ప్రేమను పంచడం ద్వారా శాంతి, సోదరభా వం పెంపొందుతుందన్నారు. పారిస్ ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ ప్రేమను పంచడం క్రిస్మస్ పండగ ఉద్దేశమన్నారు. గౌరవ అతిథులు, పూర్వ కళాశాల డైరెక్టర్ టి.అగస్టీన్‌రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన ప్రకృతిని ధ్వంసం చేస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు మార్గంలో నడిచి సమాజ శ్రేయస్సుకు పాటు పడాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌కట్ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేకర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ కరుణాకర్, సరిత, సంతోష కుమారి, స్వప్న, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

జ్యోతినికేతన్‌లో..

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ జ్యోతినికేతన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.


నృత్యం చేస్తున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన 5వ తరగతి విద్యార్థిని కైరంకొండ సహస్ర చెస్ సబ్‌జూనియర్ స్టేట్ మీట్‌కు ఎంపికైనట్టు కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సహస్ర జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌చే ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్టేట్‌మీట్‌కు పోయేలా ప్రోత్సహించిన తల్లిదండ్రులు కైరంకొండ లావణ్య, రాములుతోపాటు ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ప్రతనిధి బ్రదర్ ఇరుదయరాజ్ అభినందించారు.

చిన్నపెండ్యాల విద్యార్థులు..


బహుమతి అందుకుంటున్న సహస్ర

చిల్పూరు: ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో మండలంలోని చిన్నపెండ్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం హెచ్‌ఎం గుడిమల్ల సంపత్ ఆధ్వర్యంలో అభినందించారు.

పీవీ నర్సింహారావుకు ఘన నివాళి



పాలకుర్తి టౌన్/కొడకండ్ల: దేశంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి మాజీ భారత ప్రధాని పీవీ నర్సింహారావు దేశానికి ఆదర్శమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పాలకుర్తి, కొడకండ్ల మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో పీవీ నరసింహారావు వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ , నాయకులు మార్కెట్ చైర్‌పర్సన్ మంజుల, కుమారస్వామి, మసురం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాలయేసు హైస్కూల్‌కు విశిష్ట పురస్కారం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు బ్రెయిన్‌ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈటీ టెక్ ట్రిబ్లేజర్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ 2024–25 సంవత్సరానికిగాను తలపెట్టిన విశిష్ట పురస్కారం లభించింది. ఈ నెల 6,7 వ తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ వేదికగా బ్రెయిన్‌ఫీడ్ సంస్థ రాష్ట్రంలోని పలు పాఠశాలలకు ఎక్సలెన్స్ ఇన్ ఇన్‌స్పిరేషనల్ లీడర్ షిప్, ఇన్నోవేటివ్ ప్రాక్టీస్, బెస్ట్ అకాడమీ ఎక్సలెన్స్ స్కూల్ విభాగాల కింద రికార్డుల ప్రతిభపాటవపోటీలకు ఆహ్వానం పలికింది. ఈ మేరకు బాలయేసు హైస్కూల్ విద్యార్థులు పాఠశాల విద్య, ఇన్నోవేషన్, నాయకత్వంలో తమ కంటూ ప్రత్యేకతను చాటారు. విద్యాబోధనతోపాటు పలు రంగాల్లో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు తోడ్పాటు అందిస్తున్న బాలయేసు స్ఫూర్తిని విశదీకరించారు. దీంతో తెలంగాణలోని టాప్20 ఉన్నత పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు సరసన బాలయేసు హైస్కూల్ చేరడం పట్ల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ పాఠశాల పురస్కారాన్ని పూర్వ విద్యార్థి జోగు క్రాంతికుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ బ్రెయిన్‌ఫీడ్ పురస్కారాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు అంకితం చేస్తూ భవిష్యత్‌లో మరింత సమగ్ర విద్యావికాసానికి తోడ్పాటు అందిస్తామన్నారు.


గుర్తింపు పత్రంతో క్రాంతి కుమార్

నిధులు మంజూరు చేయండి

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో శిథిలమవుతున్న మహిళా సంఘం భవనం మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామ వైష్ణవి, గాయత్రి గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డితో కలిసి హనుకొండలో ఎమ్మెల్యేను కలిసి సమస్య విన్నవించారు. త్వరలోనే మహిళా భవనం మరమ్మతులకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు మహిళా ప్రతినిధులు తెలిపారు.


కడియంతో మహిళా సంఘాల ప్రతినిధులు

చిల్పూరు: కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలను విన్నవించారు.

గ్రామాల్లో కమలం పార్టీ వికసించాలి

- పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్

దేవరుప్పుల: గ్రామాల్లో ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపర్చేలా కమలం పార్టీ వికసించేలా కమిటీలు తోడ్పాటు అందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దమడూర్, అప్పిరెడ్డిపల్లి, రామచంద్రపురం గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కాసాని సత్యనారాయణ అధ్యక్షతన బూత్ కమిటీ అధ్యక్షులను నియమించారు. ఓడపల్లి సోమన్న, భాగాల నవీన్ రెడ్డి, పెద్దగొని రాజు, సందీప్, దినేష్ పాల్గొన్నారు.

జాతీయ గణిత దినోత్సవం


జనగామ: బహుమతులు అందుకున్న విద్యార్థులతో క్లబ్ బాధ్యులు


జనగామ: విద్యార్థులతో ఉపేందర్‌రెడ్డి


పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో టీచర్లు

జనగామ: లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో మిలీనియం అధ్యక్షుడు నర్సింహులు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు గణిత రంగోలి, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. క్లబ్ రీజినల్ చైర్మన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి, పూర్వ రీజినల్ చైర్మన్ శ్రీరాం శ్రీనివాస్, జోన్ చైర్మన్ రంగరాజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితం ప్రాముఖ్యత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, రవీందర్, గణిత ఉపాధ్యాయులు ముదిగొండ రాణి, క్లబ్ కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ అధ్యక్షులు కాముని శ్రీనివాస బాబు, భైరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో..

జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్డులోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్లను అందించారు. పాఠశాల సెక్రెటరీ చిర్ర ఉపేందర్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూనూర్ పాఠశాలలో..

జఫర్‌గఢ్: గణిత దినోత్సవాన్ని మండలంలోని కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నివాసి ముచ్చా భాస్కర్‌రెడ్డి రూ.10 వేల విలువ చేసే గణిత రెఫరెన్స్ పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు .. దాత భాస్కర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గణిత పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

క్లుప్తంగా

'రైతు బాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి'



స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పక్షపాతిగా, రైతు బాంధవుడిగా పనిచేస్తున్నారని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చైర్‌పర్సన్ ముందుగా రైతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. సెక్రటరీ భాస్కర్, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు మాచర్ల కుమారస్వామి, వసంత్, మంతెన ఇంద్రారెడ్డి, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, గోలి శ్రీను, రాంరెడ్డి పాల్గొన్నారు.

బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

- జీసీడీఓ గౌసియా



నర్మెట: బాలికలు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అన్నిరంగాల్లో రాణించాలని గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌసియా అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పదిలో పదికిపది జీపీఏ సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఏఎంఓ శ్రీనివాస్, సీఎంఓ నర్సింగా రావు, ఎంఈఓ ఐలయ్య, ఎస్ఓ బైరోజు రజిత, కార్యదర్శి రిజ్వాన్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

జనగామ రూరల్: మండలంలోని చౌడారం కేజీబీవీ విద్యార్థులకు ఎంపీడీఓ సంపత్‌కుమార్ దుప్పట్లు అందజేశారు. మండల విద్యాధికారి రాజేందర్, పంచాయతీ సెక్రెటరి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్టేషనరీ అందజేత



జనగామ: పట్టణంలోని వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కో ఆపరేటివ్ గ్రూప్స్ హెచ్‌ఆర్ మేనేజర్ వెన్నెసా, తెలంగాణ ప్రతినిధి టి.శ్రీధర్, సభ్యుల సహకారంతో విద్యార్థులకు స్కూల్ బెల్ట్‌లు, టైలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర స్టేషనరీతోపాటు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మీనాగరాజు, కృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్..

నర్మెట: విద్యార్థులు శ్రద్ధతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని లయన్స్ క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు శివశంకర్‌రావు అన్నారు. అమ్మాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్‌ఇన్ వన్ స్టడీ మెటీరియల్, పరీక్షా ప్యాడ్‌లను ఆయన సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు. వ్యవస్థాపక అధ్యక్షుడు బి. బాల భరద్వాజ్, బాక్కృష్ణ, అనిల్ కుమార్ ఉన్నారు.

గోవర్ధనగిరిలో..

రఘునాథపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ ట్రిసిటీ ఆధ్వర్యంలో మండలంలోని గోవర్ధనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్షుడు పెట్లోజు సురేష్‌బాబు, దాత లయన్స్ పుట్ట హరికిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ



రఘునాథపల్లి: ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హ్యూమన్ వాల్యూస్ యునైటెడ్ కింగ్‌డమ్ లండన్ సౌజన్యంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ హైదరాబాద్ వారు మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలకు సోమవారం పుస్తకాలు వితరణ చేశారు. సంస్థ లోకల్ ప్రతినిధులు బండి చైతన్య కిషోర్, ఉప్పుల రవి, చింత బాలయ్యలు రూ.30 వేల విలువైన సైన్స్, సోషల్, జనరల్ నాలెడ్జ్, తత్వ శాస్త్రాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు, రూ 10 వేల బీరువాను పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ భారత రవీందర్‌కు అందజేశారు. సమన్వయకర్త శాగ నర్సయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, శ్రీకాంత్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

జనగామ: పట్టణంలోని కృష్ణ కళామందిర్ ఏరియాకు చెందిన మున్సిపల్ శానిటేషన్ కార్మికుడు తోకల యాదగిరి గుండెపోటుతో మృతిచెందాడు. కాగా, సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. మృతదేహంపై పుష్పగుచ్ఛం వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలత రెడ్డి, మున్సిపల్ డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు పానుగంటి ప్రవీణ్, నాయకులు తదితరులు ఉన్నారు.

వ్యాపార వేత్త కుటుంబానికి..

పట్టణంలోని 18వార్డుకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రేణుకుంట నాగభూషణం మృతి చెందగా, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటికి వెళ్లి కుటుం బాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోగొట్టుకున్న గొలుసు అప్పగింత

జనగామ: జనగామ డిపో బస్సులో ప్రయాణిస్తూ బంగారు గొలుసు పోగొట్టుకున్న ప్రయాణికురాలికి అప్పగించినట్లు సోమవారం మేనేజర్ స్వాతి తెలిపారు. హనుమకొండ నుంచి జనగామకు బస్సులో ఓ ప్రయాణికురాలి మెడలోని 17 గ్రాముల బంగారు గొలుసు జారిపోయినట్లు తెలిపారు. సీటువద్ద పడిపోయిన గొలుసు మరో ప్రయాణికురాలికి దొరకగా, కండక్టర్ సంధ్యారాణి తీసుకుని డిపోలో అప్పగించినట్లు వివరించారు. బాధిత ప్రయాణికురాలిని పిలిపించి బంగారు గొలుసును డీఎం స్వాతి అప్పగించారు. దీంతో ఆమె సంతోషం వ్యక్తం చేసి, కండక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మేనేజర్ వెంట డిపో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) డి.హుస్సేన్, ఏడీసీ టీబీఎస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రెండు రోజులు సీసీఐ పత్తి కొనుగోళ్లు బంద్

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రాజవరంలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్, శివునిపల్లి శివసాయి కాటన్ ఇండస్ట్రీస్‌లలో ఈనెల 25, 26వ తేదీల్లో సీసీఐ పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు చైర్‌పర్సన్ లావణ్యశిరీష్‌రెడ్డి, సెక్రటరీ భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న క్రిస్మస్, 26న బాక్సింగ్ డే సందర్భంగా సెలవులు ఉంటాయని, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

మొక్కలను సంరక్షించాలి

జఫర్‌గఢ్: మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించాలని డాక్టర్ విష్ణు, శ్రావ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట సోషల్ వర్కర్, కానిస్టేబుల్ రవీందర్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ విష్ణు, విధుల్లో చేరిన డాక్టర్ శ్రావ్య సోమవారం మొక్కలు నాటారు. వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నర్మెట: జిల్లా కేంద్రంలో ఈనెల 29న నిర్వహించనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా మండలకేంద్రంలోని రజక భవన్‌లో సోమవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. టీఆర్‌ఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిన్నలాపురం జలంధర్, జిల్లా అధ్యక్షుడు నరేష్, మండల అధ్యక్షుడు అంజయ్య, నాయకులు ఉన్నారు.

'డీలర్‌షిప్‌ను రద్దు చేయాలి'

జనగామ రూరల్: గ్యాస్ సిలిండర్ సరఫరా సమయంలో డీజిల్ చార్జి పేరిట అదనపు వసూలు చేస్తున్న పెంబర్తిలోని శ్రీ అయ్యప్ప ఇండెన్ ఏజెన్సీ డీలర్‌షిప్‌ను రద్దు చేయాలని యాసారపు కర్నాకర్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు వినతి పత్రం అదజేశారు.

వివక్ష లేకుండా వ్యవహరించాలి

లింగాలఘణపురం: ఆడ,మగ పిల్లలు అను వివక్ష లేకుండా తల్లితండ్రులు వ్యవహరించాలని, నేడు అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శుభాంజలి మండల సమాఖ్యలో కలెక్టర్ ఆదేశాల మేరకు నయి చేత్న 3.0 జాతీయ కార్యక్రమంలో భాగంగా లింగ వివక్ష వ్యతిరేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.

సన్మానం

బచ్చన్నపేట: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ కార్యదర్శిగా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన గుర్రపు బాలరాజును పలువురు మండల నాయకులు పద్మశాలిభవన్‌లో సోమవారం సన్మానించారు. దాచెపల్లి నర్సింగారావు, ఎల్లయ్య, రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకోవాలి

బచ్చన్నపేట: దివ్యాంగులను ఆదుకోవాలని క్రికెట్ టీం దివ్యాంగ సభ్యుడు పి.అమరేశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. సభ్యులు మట్టి కిషన్, ఆంజనేయులు, ఫారుక్, శ్రీకాంత్ ఉన్నారు.

విహారయాత్రలో విద్యార్థులు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని వాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం రాత్రి విహారయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ విహారయాత్రలు విజ్ఞానానికి దోహదపడతాయని అన్నారు. మహబూబ్‌నగర్‌లో పిల్లల మర్రి, గద్వాల్ కోట, జూరాల పార్క్, జోగులాంబ ఆలయం పలు చారిత్రక ప్రదేశాలను చూపించామన్నారు.

న్యాయం చేయాలి

బచ్చన్నపేట: తమ భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేయాలని కుట్రలు చేస్తూ, చంపుతామని బెదిరిస్తున్నారని మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన చెవెల్ల స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం రక్షణ కల్పించాలని స్వామి పోలీసులను ఆశ్రయించి గోడు వెల్లబోసుకున్నారు.

తులసి, పూల అలంకరణలో వెంకన్న

చిల్పూరు: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులసి దళాలు, పూలతో బుగులు వేంకటేశ్వర స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి'

జనగామ రూరల్/పాలకుర్తి/బచ్చన్నపేట: బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ఐదో వార్డు ఏసీరెడ్డి కాలనీలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అధ్యక్షతన న్విహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27 28 తేదీల్లో స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న పార్టీ జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలన్నారు. పందిళ్ల కళ్యాణి, పల్లెర్ల లలిత, బూడిద ప్రశాంత్, అంజమ్మ, భిక్షపతి, మేడ ఆనందం తదితరులు పాల్గొన్నారు. అలాగే పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో, బచ్చన్నపేట మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. నాయకులు పాల్గొన్నారు.